పత్రికాప్రకటన కాకినాడ, డిసెంబర్ 17, 2018.

పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరిలో, విశాఖ జిల్లాల్లో పెథయ్ తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉందని ఉపముఖ్యమంత్రి, హోంశాఖామంత్రి ఎన్.చినరాజప్ప తెలిపారు.

సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి తుఫాన్ ప్రభావం పై విలేఖర్లతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ముఖ్యంగా కోనసిమ, యానం, కాకినాడలలో తీరం దాటే అవకాశం ఉందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 107 తుఫాన్ సహాయ కేంద్రాలకు 6 వేల మంది ప్రజలను తరలించామన్నారు. తుఫాను తాకే గ్రామాలకు నిత్యావసర సరుకులు తరలింపు , వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. 17 తీర ప్రాంతాల గ్రామాలకు తుఫాన్ సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసి జిల్లా కలక్టర్ పరిశీలిస్తున్నారన్నారు. తుఫాను ఒంటి గంట- 2 గంటలకు తీరం దాటే అవకాశం ఉందన్నారు. తూఫాన్ తీరం దాటే సమయంలో గంటకు 60 - 70 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవ్వరూ బయటికి రాకూడదని ఆయన తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితులలో తప్పా సా.4.30 వరకు ప్రజలు ఎవ్వరూ వాహనాల పై బయటికి రాకూడదన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ టీములు, పోలీసు బలగాలను తుఫాను ప్రభావిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మంచినీటి సమస్య రాకుండా జనరేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్‌కు అంతరాయంలో లేకుండా ప్రభావిత ప్రాంతాల్లో ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. జిల్లా కలక్టర్ , అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుఫాన్ పరిస్థితి పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, తుఫాన్ ప్రభావం ఉన్న ప్రాంతాలకు సి.యం. వచ్చే అవకాశం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో చింతూర్, రంపచోడవరం సబ్ కలక్టర్లు అభిషిక్త్ కిషోర్, వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు.